ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

7340091/2023/PAROLES-HRC-HOM01

సంక్షిప్తి

ఖైదీలు – కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా – నేలపాటి క్రిష్టయ్య S/o రమణయ్య, ఖైదీ నెంబర్. 3794 – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ

జి.ఓ.ఆర్.టి.నెంబర్.445 తేది:25.04.2023

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.300, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:10.03.2023.
2. నేలపాటి వెంకమ్మ M/o నేలపాటి క్రిష్టయ్య S/o రమణయ్య, ఖైదీ నెంబర్. 3794, కేంద్రకారాగారం, నెల్లూరు వారి యొక్క ధరఖాస్తును, శ్రీ మేకపాటి విక్రం రెడ్డి, యం.ఎల్.ఎ, ఆత్మకూరు నియోజకవర్గం, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా వారి ద్వార, తేదీ:08.04.2023.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981 లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా జైలులో వుంచిన నేలపాటి క్రిష్టయ్య S/o రమణయ్య, ఖైదీ నెంబర్. 3794, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.300, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది: 10.03.2023** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి **27.04.2023** నుండి **11.05.2023** అనగా **(15) రోజులు** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్యులు ఇవ్వబడవు. ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రాతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, **యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా వారిని** ఆదేశించడమైనది.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట)

హరీష్ కుమార్ గుప్త

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

ఈ క్రింది వారికి :-

ఉపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.
సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.
అదనపు జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం,సంస్కరణలు, సర్వీసులు
మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.
జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, సి.ఎస్.ఆర్ పారడైస్, ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్,
తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి,గుంటూరు జిల్లా-522503,ఆంధ్ర ప్రదేశ్.
నకలు ప్రతి : నేలపాటి క్రిష్టయ్య S/o రమణయ్య, ఖైదీ నెంబర్. 3794,
మర్రిపాడు - గ్రామం, సంగం- మండలం, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.
మినిస్టర్ పేషి/ఓపి/ఎస్ ఎఫ్/ఎస్ సి

// ఉత్తరువు ద్వారా పంపడమైనది //

విభాగాదికారి